# వంచన

- ఎన్. పద్మలతా జయరాం

'కొందరి జీవితాలింతే!'

గట్టిగా నిట్టూర్చి స్టేట్‌మెంట్ ఇచ్చింది మాధవి.

స్టాఫ్‌రూమ్‌లో కూర్చుని సీరియస్‌గా లెసన్ ప్లాన్ స్టడీ చేస్తున్న కళ్యాణి, రాజ్యలక్ష్మి, పేపర్‌లోని పజిల్ పూర్తి చేస్తున్న శ్వేతామీనన్ అందరూ ఒక్కసారి తలెత్తి చూసారు ఏ ఉపోద్ఘాతమూ లేకుండా తీర్పు చెబుతున్న మాధవికేసి.

శ్వేత చేతిలోని పేపర్ లాక్కుని ''నేను ఇంత సీరియస్‌గా చెప్తుంటే మీరేంటి తలొంచుకుని మీ మీ పనులు చేసుకుంటున్నారు? ఏమిటీ విషయం అని అడగరేం?'' దబాయించింది మాధవి.

''రాజశేఖర చరిత్ర చదువుతున్నావు కదా. ఆయన గారి కష్టాల్లో నువ్వు కలిసిపోయి కరిగిపోయి కామెంట్ చేశావు అనుకున్నాంలే'' తేలిగ్గా అనేసింది కళ్యాణి.

''హు... ఆ నవల గురించి మీతోనా డిస్కస్ చేసేది, తెలుగు అనమంటే టిల్లు అనే రకాలు మీరు. నా బాధంతా...''

''ఊ...నీ బాధంతా ఏమిటి చెప్పు తల్లీ తొరగా'' విసుక్కుంది రాజ్యలక్ష్మి.

''మన వందన గురించేనోయ్. ఆ అమ్మాయి కష్టాలు వింటూంటే నా గుండె ద్రవించిపోయింది తెలుసా'' సీరియస్‌గా అంది మాధవి.

''సర్లే. పీత కష్టాలు పీతవి. ఎవరికి లేవు కష్టాలు. అవన్నీ ఆలోచిస్తూ కూర్చుంటే మన గురించి మనం ఆలోచించడానికి కూడా టైముండదు'' లెసన్ ప్లాన్ టేబుల్ మీద పెడుతూ అంది కళ్యాణి.

''అది కాదోయ్. వందన పరిస్థితి అస్సలు బాగా లేదు. అసలు ఇంట్లో అలాంటి వాతావరణం వుంటే బయటకి వచ్చి ఉద్యోగం చేయడం ఎంత కష్టం?'' జాలిగా అంది మాధవి.

''అవును. ప్రాబ్లమ్స్ వున్నాయని తెలుసు. కానీ మనం ఎందుకు ఇంటర్‌ఫియర్ అవాలి అని, ఐ కెప్ట్ క్వయిట్'' చెప్పింది శ్వేత.

''అసలు తన ప్రాబ్లమ్స్ ఏంటి? వాళ్లాయన మంచి పోస్ట్‌లో వున్నారుకదా. పిల్లల్ని చూసుకోవడానికి అత్తగారున్నారు. మనలాగా బేబీకేర్‌లో పడెయ్యక్కర్లేదు. ఓన్ హౌస్. ఇంకేముంటయ్యబ్బా వర్రీస్'' ప్రశ్నించింది రాజ్యలక్ష్మి.

''చాలా ఇబ్బందులున్నాయి లక్ష్మీ. నిన్నేమయిందో తెలుసా? ఇద్దరం బస్సెక్కాం. కండక్టర్ టిక్కెట్ అడిగాడు. నేను పాస్ అని చెప్పాను. తనూ పాస్ అనే చెప్పింది. అతను చూపించమంటే నేను నా పాస్ చూపించాను. తను మాత్రం ఎటో చూస్తున్నట్లు వూరుకుంది. కండక్టర్ మళ్ళీ అడిగేసరికి నన్ను టిక్కెట్ తీసుకుంటావా ప్లీజ్ అని అడిగింది జాలిగా. నేను కొన్నాను తనకి టిక్కెట్. అతనెంత అసహ్యంగా చూసాడో వందనని. ఏమేమో కామెంట్ చేస్తూనే ఉన్నాడు. బస్ దిగిన తరువాత అడిగాను ఎందుకలా చేశావ్ అని.

''ఏం చేయనోయ్! మా ఆయన బస్ టిక్కెట్‌కని ఇచ్చిన మనీతో మధ్యాహ్నం క్యాంటిన్‌లో లంచ్ తీసుకున్నాను. ఈరోజు బాక్స్ తేలేదు కదా'' అంది. జీతం మొత్తం మొగుడి చేతిలో పెట్టాలట. ఏ రోజు కారోజు ఆయన ముందు చేయి జాపితే టిక్కెట్ ఖర్చు కరెక్టుగా లెక్క వేసుకుని ఇస్తాడట. పైసా పైసా లెక్క చెప్పాల్సిందేనట. నిన్న ఉదయం కాస్త ఆలస్యంగా లేచేసరికి టిఫిన్ తయారు చేసే టైం లేదుట. అందుకని కోపం వచ్చి వాళ్ళ అత్తగారు బాక్స్‌లో పెట్టుకున్న అన్నం తీసేసి నీకిది పనిష్మెంట్ అన్నదట. కన్నీళ్ళొక్కటే తక్కువ మాధవికి.''

''ఛ... ఇంత చదువుకుని జాబ్ చేస్తూ కూడా ఆర్థిక స్వాతంత్ర్యం లేదంటే ఎంత హీన స్థితిలో వుందో కదా ఈ దేశంలో స్త్రీ బ్రతుకు'' నిట్టూర్చింది రాజ్యలక్ష్మి.

''ఒక్క డబ్బు విషయంలోనే కాదు లక్ష్మీ! అంత మంది వున్న ఇంట్లో పనిమనిషి మాత్రం లేదుట. నాలుగ్గంటలకల్లా లేచి మరుదులకీ, ఆడబిడ్డకీ అందరికీ పేరు పేరున టిఫిన్లు, కాఫీలు అందివ్వాలట. ఇల్లు వూడ్చడం, అంట్ల గిన్నెలు తోమడం, బట్టలుతకడం, చివరకు వంట చేయడం అప్పు వందన డ్యూటీనేనట. చూస్తూనే వున్నాంగా. తను ఎంత హడావుడి పడుతూ వస్తుందో కాలేజీకి లాస్ట్‌మి నిట్‌లో. అదేం కుటుంబమో, కోడలంటే ఇంట్లో ప్రతి వాళ్ళూ బానిసలాగానే చూస్తారట. అనవసరంగా తిడతారట. ఒక్కోసారి వాళ్లాయన చెయ్యి కూడా చేసుకుంటాడట. నాకెంత బాధేసిందో తను చెప్తుంటే'' మాధవిది అసలే జాలి గుండేమో గొంతు ఆర్చుకుపోయింది దుఃఖంతో.

''ఇలాంటి బ్రతుకు బ్రతక్కపోతేనేం. అసలు ఇంకా అలాంటి కొంపలో ఉండడం దేనికి? నా ఉద్యోగం నాకుంది. నీ దారి నీది నా దారి నాది అని ఆ పిల్లలనేసుకుని విడిగా వచ్చేయకూడదా! చదువుకున్న మూర్ఖులు అంటారు వీళ్ళనే'' కోపంగా అంది కళ్యాణి.

''చెప్పినంత తేలిక కాదు లేవోయ్ కళ్యాణి. మనం ఇంకా అంత ఎదగలేదు. సొసైటీలో ఎంత హీనంగా చూస్తారో తెలుసా విడిపోయి వచ్చేస్తే! పైగా పిల్లలు న్నారాయె'' సాలోచనగా అంది రాజ్యలక్ష్మి.

ఆ రోజు లీజర్ అవర్ అయినా వందన గురించే మాట్లాడుకున్నారు వాళ్ళు. ఆ రోజు వందన కాలేజీ రాని కారణం ఒక్కొక్కరూ ఒక్కొక్క రకంగా వూహించుకున్నారు. భారతీ మహిళా కళాశాల స్థాపించి ప్పటి నుండీ అంటే దాదాపు అయిదేళ్ళ నుండీ వాళ్లందరూ అక్కడే పని చేస్తున్నారు. వందన, రాజ్య లక్ష్మి మాత్రమే వివాహితులు.

• • •

''హాయ్ వందనా! సిలబస్ కంప్లీట్ అయి ట్టేనా?'' లేడీస్ స్టాఫ్‌రూంలోకి వస్తూనే అడిగింది మాధవి, ఏదో ఆలోచిస్తున్న వందనని చూస్తూ.

''లేదోయ్! ఇంకా కాలేదు. కొంచెం సహాయం చేస్తావా? ఎలా అయినా ప్రిన్సిపాల్‌ని ఒప్పించి నా క్లాసెస్ నువ్వు తీసుకోవా? నేను పదిహేను రోజులు లీవ్ పెట్టాల్సి ఉంది. అందుకని ప్లీజ్..'' అడిగింది వందన.

''ఈ టైంలో లీవా? శాంక్షన్ అవుతుందా? అయినా ఎందుకు అన్ని రోజులు లీవ్? ఎలాగూ ఇంకో నెల రెండునెలల్లో సమ్మర్ హాలిడేస్ వస్తూనే ఉన్నాయి కదా! మీ చెల్లాయి పెళ్లి సెటిలైందా ఏంటి?'' ఆశ్చ ర్యంగా అడిగింది మాధవి.

''సరేలే! మా అమ్మని చూసి మూడేళ్ళయింది తెలుసా? డెలివరీ టైంలో నన్ను సరిగా వాళ్ళు చూసు కోలేదుట. వీళ్లకి చేయవలసిన మర్యాదలు చేయలే దుట. ఆ సాకుపెట్టి నన్ను పోనీయరు. వాళ్ళని రానీ యరు. కనీసం నాన్న ఫోన్ చేసినప్పుడు కూడా కట్ చేసేస్తారు. ఇప్పుడు లీవ్ పెట్టేది మా ఆడబిడ్డ పెళ్లి కోసం. వచ్చేవాళ్ళూ పోయేవాళ్ళూ ఉంటారుకదా. వాళ్ళ చాకిరీ చేయ్యద్దూ. అందుకే..''

వందన ముఖంలోని దీనత్వం చూసి చలించి

యింది మాధవి.

''ఇంత బేలతనం పనికిరాదు వందనా! ఎదురు తిరగకపోతే నిన్ను ఇలాగే కాల్చుకుతింటారు వాళ్ళు. నీకేం తక్కువ. అలా పడి ఉండాల్సిన ఖర్మ నీకేంటి?'' ఆవేశపడుతూ అంది మాధవి.

''ఎదురు తిరిగితే వచ్చే కష్టాలకన్నా ఇదే



నయంలే మాధవీ! ఇంకో చిన్న సహాయం చేయవా మాధవీ!''

ఏమిటన్నట్లు చూసింది మాధవి. వందన కోసం ఏకంగా తన జీవితాన్నే ఇచ్చేంత సానుభూతి గూడుకట్టుకుని వుంది ఆమెలో.

''ఒక టెన్ థౌజెండ్ ఉంటే సర్దవా ప్లీజ్! మా నాన్న కలిసాడు నిన్న దారిలో. మా అమ్మకి వంట్లో బాలేదట. హాస్పిటల్‌లో ఉందట. ఖర్చుకి చేతిలో డబ్బు లేక ఇబ్బంది పడుతున్నారట. ఏమీ అనుకోవద్దు ఇలా అడిగానని. ఇన్విజిలేషన్స్‌వి, స్పాట్ వాల్యుయేషన్‌వి వస్తాయికదా. అవి నీకిచ్చేస్తాను'' మొహమాట పడుతూనే అడగలేక అడిగింది వందన.

''ఫర్వాలేదులేవోయ్ నెమ్మది మీద ఇవ్వచ్చులే. రేపు చెక్ ఇస్తాను. మరి మీ అమ్మగారిని చూసి రావూ!''

''అమ్మో! ఆ సంగతి బయటపడిందంటే నా బ్రతుకు రోడ్డుమీదే. అన్నిచోట్ల ఆయనకి స్పైలున్నారు'' భయంగా అంది వందన.

• • •

సమ్మర్ వెకేషన్ తర్వాత కాలేజీలు మొదలయ్యాయిగానీ ఇంకా విద్యార్థులు ఒకరో ఇద్దరో తప్ప రాకపోవడంతో క్లాసెస్ తీసుకోవడం కుదరడంలేదు లెక్చరర్స్‌కి. అటెండెన్స్ తప్పనిసరి కనుక రోజూ వచ్చి సగం రోజు కూర్చుని వెళ్ళిపోతున్నారు. పని ఉందని చెప్పి బయటకు వెళ్లింది మాధవి. వందన, రాజ్యలక్ష్మి మాత్రమే కూర్చుని ఉన్నారు లేడీస్ స్టాఫ్‌రూంలో.

''లక్ష్మీ మేడమ్! కొత్తగా చేయించారా!'' రాజ్యలక్ష్మి చేతికివున్న బ్రేస్‌లెట్‌ని పట్టుకుని పరిశీలిస్తూ అడిగింది వందన.

''అవును వందనా! బావుందా! ఇరవై గ్రాములే'' చెప్పింది రాజ్యలక్ష్మి.

''బ్యూటిఫుల్‌గా ఉంది. నాకెప్పటినుంచో కోరిక బ్రేస్‌లెట్ మీద'' దిగులుగా అంది వందన.

''దాందేముంది? చేయించుకో. రేపో ఎల్లుండో సమ్మర్ పే వస్తుందికదా'' సలహా ఇచ్చింది.


''అవును మేడమ్! నేనూ అదే అనుకుంటున్నాను. మొన్న పెళ్లిలో నా చేతులు బోసిగా వున్నాయని అందరూ అడిగారట మా అత్తగారిని వాళ్ళ వాళ్ళు. అందుకని ఒక జత చేయించుకుని వేసుకో, లేకపోతే మా పరువు పోతుంది. మీ అమ్మ, నాన్నకి లేకపోయినా మాకుందికదా అభిమానం'' అని ఒకటే సణుగుడు. అందుకని మా ఆయన కూడా ఈసారి జీతంతో చేయించుకోమని పర్మిషన్ ఇచ్చారు'' అంది వందన.

''పోనీలే వందనా! ఏమైతేనేం నీకు కొత్త గాజులు వస్తున్నాయి. బీ హాపీ!'' మనస్ఫూర్తిగా అంది రాజ్యలక్ష్మి.

మరో నాలుగు రోజుల తరువాత వచ్చిన వేసవి జీతంతో గాజులకి ఆర్డర్ ఇవ్వడానికి వెళుతూ రాజ్యలక్ష్మి దగ్గరున్న బ్రేస్‌లెట్‌ని మోడల్ కోసం తీసుకుని వెళ్లింది వందన.

స్టూడెంట్స్ మామూలుగా హాజరవడం మొదలయింది. మళ్ళీ కాలేజీలో క్లాసులతో ఒక్క లీజర్ అవర్ కూడా ఉండడంలేదు ఎవరికీ కూడా. లంచ్ టైంలో కూడా గబగబా భోజనం చేసి చెప్పవలసిన పాఠాలను ప్రిపేరవుతున్నారు లెక్చరర్లందరూ.

మోడల్ కోసం తీసుకెళ్లిన గాజు రాజ్యలక్ష్మికి ఇంకా తిరిగివ్వలేదు వందన. అందరిలో అడిగితే బాగుండదేమో అని అనుమానిస్తూ వందన వంటరిగా దొరికితే అడుగుదామని చూస్తోంది ఆమె. కానీ వందన ఆ విషయం అసలు జ్ఞాపకం లేనట్లుగా ప్రవర్తిస్తుండడంతో నెల తరువాత అడిగింది రాజ్యలక్ష్మి.



''ఏం వందనా! కొత్త గాజులు చేయించుకున్నావా?''

''మట్టిగాజులు కొనుక్కుంటానంటేనే మా ఆయన డబ్బులివ్వరు. ఇంక బంగారం గాజులు కూడానా నా ముఖానికి!'' అంది వందన.

''అది కాదోయ్! అప్పుడు అదే క్రిందటి నెల నా బ్రేస్‌లెట్ తీసుకెళ్లావు కదా. మోడల్ బాగుంది, అదే రకంవి చేయించుకుంటానని. ఇంకా చేయించుకోలేదా'' కొంచెం అనుమానంగానే ఉంది రాజ్యలక్ష్మికి.

ఆశ్చర్యపోయింది వందన.

''చూడు మాధవీ! లక్ష్మీ మేడమ్‌కి ఎంత మంచి కల వచ్చిందో. నాకు గాజులు చేయించారు మేడమ్, మా ఆయనకి లేకపోయినా ఆవిడకి ఉంది కన్సర్న్ నామీద.''

నవ్వేసింది మాధవి.

''ఏమిటి లక్ష్మీ! వందనకి మాత్రమేనా గాజులు.

## దెయ్యం గెటప్‌లో షబానా



రామ్‌గోపాల్‌వర్మ రూపొందిస్తున్న లేటెస్ట్ హర్రర్ చిత్రం 'భూత్'. ఈ సినిమాలో దెయ్యం పాత్రను షబనాఆజ్మీ పోషిస్తోంది. ఆ పాత్రకు జీవం పోసే ప్రయత్నంలో దెయ్యాలకు సంబంధించిన సాహిత్యాన్ని తెగ చదివేస్తూ రియాలిటీ కోసం తన మేకప్, గెటప్‌లపై అతిగా శ్రద్ధ తీసుకుంటున్న షబనా హడావుడి చూసిన ఆమె భర్త జావెద్ ''నువ్వు మామూలుగానే దెయ్యంలా వుంటావు. ఆ పాత్ర కోసం మరీ అన్ని జాగ్రత్తలు తీసుకోనవసరంలేదు'' అంటూ ఆమెని ఆట పట్టిస్తున్నాడు.

\- గోగుమళ్ల కవిత




మాక్కూడా చేయించవోయ్. వాటిని చూసినప్పుడల్లా నిన్ను గుర్తు చేసుకుంటాం.''

తల తిరుగుతున్నట్లయింది రాజ్యలక్ష్మికి. ఎలాగో తేరుకుంటూ ''అదికాదు వందనా! నువ్వు నా బ్రేస్‌లెట్ తీసుకెళ్లావుకదా. అది నాకు ఇంకా ఇవ్వనేలేదు. కొత్త బ్రేస్‌లెట్ వేసుకున్న ఫస్ట్‌డేనే నువ్వు తీసుకెళ్లావు. మా ఇంట్లో అడుగుతున్నారు. త్వరగా తెచ్చిచ్చేయ్ ప్లీజ్'' గుర్తు చేయడానికి ప్రయత్నిస్తూ అంది.

''మేడమ్! అసలు మీరేం అంటున్నారో నాకు అర్థం కావడంలేదు. నేను మీ బ్రేస్‌లెట్ తీసుకుని వెళ్లడం ఏమిటి? నా పరిస్థితి తెలిసి కూడా నాకు బంగారు నగలు చేయించుకునే శక్తి ఉందని మీరు ఎలా అనుకుంటున్నారో నాకు ఆశ్చర్యంగా ఉంది'' వందన కళ్లల్లో దీనత్వం కన్పిస్తోంది.

రాజ్యలక్ష్మి చాలాసేపు ప్రయత్నించింది ఆ రోజు జరిగిన సంభాషణను జ్ఞాపకం చేయడానికి. ఆ రోజు తామిద్దరే స్టాఫ్ రూంలో వున్న సంగతి కూడా గుర్తు చేసింది. కానీ వందన తాను ఎప్పుడూ ఏమీ తీసుకోలేదు అనే గట్టిగా వాదించింది. తన పరిస్థితి, గృహ వాతావరణం ఎంత దయనీయంగా ఉన్నాయో చెబుతూ తన నిస్సహాయతని ఆసరా చేసుకుని రాజ్యలక్ష్మి కూడా లేనిపోని అభాండం వేసిందని కళ్లనీళ్లు పెట్టుకుంది.

శ్వేతకీ, కళ్యాణికీ, మాధవికీ ఏమీ అర్థం కాలేదు. ఎవరికో ఇచ్చి పొరపాటున వందనకి ఇచ్చానని అనుకుంటుందేమో రాజ్యలక్ష్మి అనికూడా అనుకుంది మాధవి. ఏదైతేనేం పదివేల రూపాయల వస్తువుని పోగొట్టుకున్నందుకు ఇంట్లో వాళ్ళ చేత కూడా చీవాట్లు తింది రాజ్యలక్ష్మి. అంత ఘోరమైన అబద్ధం ఆడిన వందనని ఏమీ చేయలేక మాట్లాడడం మాత్రం మానేసింది.

• • •

''వందన క్లాస్‌లో వుందండీ. నలభై నిముషాలు పడుతుంది. వెంటనే సెకండియర్ క్లాస్ కూడా ఉంది తనకి. పన్నెండింటికి కానీ ఇక్కడికి రాదు'' వందన కోసం వచ్చిన పెద్ద మనిషితో చెప్పింది మాధవి.

''ఇంతకీ మీరు?'' అర్థోక్తితో ఆపిన మాధవితో–

''నేను వందన తండ్రినమ్మా'' చెప్పాడాయన.

తనని తాను పరిచయం చేసుకున్న తరువాత అడిగింది ''వందన వాళ్ళ అమ్మ ఎలా ఉన్నారు అంకుల్!''

''నా భార్య పోయి నాలుగేళ్ళయిందమ్మా. ఇదిగో దీని పెళ్లి అయిన ఏడాదిలోనే పోయింది. రెండో అమ్మాయి అర్చన పెళ్లి కుదిరింది. ఆ విషయం చెప్పి పోదామనే వచ్చాను'' చెప్పాడు.

''అంటే సమ్మర్ హాలిడేస్ ముందు ఆసుపత్రిలో చేరింది ఎవరు మీరా?'' వందన తన వద్ద తీసుకున్న పదివేలు తల్లికి అనారోగ్యం అని చెప్పి తీసుకున్నట్లు బాగా గుర్తు మాధవికి.

అక్కడే వున్న శ్వేతకి కూడా ఆయన చెప్పిన వార్త కొత్తగానే వుంది. ఎందుకంటే వందనకి ఇచ్చిన డబ్బు గురించి మర్నాడే ఆమెకి మాధవి చెప్పింది.

''లేదే! ఏదో కాస్త బిపి వుంది. అంతే తప్ప ఆసుపత్రిలో చేరేంత జబ్బు, భగవంతుని కృపవల్ల నాకేం లేదమ్మా'' అన్నాడు వందన తండ్రి.

''కానీ అంకుల్! వందన వాళ్ళ అమ్మగారికి ఒంట్లో బాగాలేదు అనే చెప్పింది మాకు'' దగ్గరకి వచ్చి కూర్చుంటూ అంది శ్వేత.

''మీరు తప్పుగా విని వుంటారమ్మా. ఈ భూమ్మీదే లేని మనిషికి అనారోగ్యం ఏమిటి?'' తేలిగ్గా తోసేసాడు ఆయన.

''మీకూ వందనా వాళ్ళకి రాకపోకలు లేవట కదా! మరేం అనుకోవద్దు అంకుల్. మాకు తను అన్ని విషయాలూ చెప్పింది. అత్తింట్లో ఆ అమ్మాయి పడే బాధలు అన్నీ ఇన్నీ కావు. మీకు తెలిసే వుంటాయి లెండి'' అంది శ్వేత.

''అలాంటిదేమీ లేవే. నా వరకూ ఏం రాలేదే'' సాలోచనగా అన్నాడు ఆయన.

''చాలారోజుల్నించీ మీకూ తనకూ కాంటాక్ట్స్ లేవు కాబట్టి మీకు తెలియనట్లుంది. నిజంగా వందన కాబట్టి ఆ కుటుంబంతో నెట్టుకువస్తోంది. మరొకళ్లయితే ఎప్పుడో తెగతెంపులు చేసుకుని వచ్చే వాళ్ళు బయటకి'' బాధగా అంది శ్వేత.

తన పదివేల విషయం ఇంకా మనసుని తొలిచేస్తుండడంతో వాళ్ళ సంభాషణ కొంత విని, కొంత వినకుండా ఆలోచిస్తూ మౌనంగా కూర్చుంది మాధవి.

''మా మేనల్లుడే కదమ్మా వందన భర్త. వాడి గురించి నాకు తెలియకుండా వుంటుందా? అతనూ మా చెల్లెలు అదే వందన అత్తగారూ మా ఇంటికి వస్తూ పోతూనే వుంటారు.

తల్లి నగలకోసం, ఆస్తిలో వాటా కోసం పేచీపడి వందనే రావడంలేదు. నన్ను కూడా రానక్కర్లేదని గట్టిగా అనేసింది. అందుకే నేనూ వాళ్లింటికి వెళ్లడం మానుకున్నాను.

ఇదిగో ఇప్పుడు చిన్నదాని పెళ్లి కాంగానే వాళ్లమ్మ నగలు వాళ్లకి పంచి ఇచ్చేస్తాను. ఆ మాట చెప్పడానికే వచ్చానమ్మా. కనీసం పెళ్లికి అయినా వస్తుందని నా ఆశ.''

వ్యవహారం కొత్త మలుపు తిరగడంతో అయోమయంలో పడ్డారు మాధవీ, శ్వేతా ఇద్దరూ. ఇంతలో విసురుగా వచ్చిన కళ్యాణి–

"ఎవరికైనా సహాయం చేయాలంటే భయంగా ఉంటోందేయ్. పాపం అంటే పామై కరుస్తుంది అంటారు చూడు. ఆ మాట అక్షరాలా నిజం" అంది కూర్చుంటూ.

"ఎవరి గురించి కళ్యాణీ?" నెమ్మదిగా అడిగింది మాధవి.

"ఇంకెవరు? తమరి ఫ్రెండు వందన మహాతల్లి గురించే" ఇంకా కోపంగానే ఉంది ఆమె కంఠం.

వందన తండ్రి అక్కడే వున్నాడు అన్న విషయం సైగలతో చెబుదామని ప్రయత్నించింది మాధవి. కానీ కోపంలోవున్న కళ్యాణి ఆమెని గమనించకుండా–

"మీకు తెలుసుకదా. వందన మా అన్నయ్య పేరు మీద కలర్ టీవీ ఇన్‌స్టాల్‌మెంట్లో కొనుక్కుందని. గవర్నమెంటు జాబ్ వుంటే తప్ప వాళ్ళు ఇవ్వం అన్నారని మా అన్నయ్య తన పేరుతో షాప్‌లో చెక్స్ ఇచ్చేస్తే తను ప్రతినెలా అంత డబ్బు మా అన్నయ్యకి ఇచ్చేస్తానని చెప్తే నేనే వాడిని ఒప్పించి వందనకి టీవీ ఇప్పించాను. ఇప్పటికి మూడునెలలయింది. ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. అడిగితే నేను నా సమ్మర్ పేతో టీవీ కొనుక్కున్నాను. నీ దగ్గర, నీవాళ్ళ దగ్గర తీసుకోవాల్సిన ఖర్మ నాకేంటి అంటోంది. ఇదేమైనా న్యాయంగా వుందా చెప్పు శ్వేతా! అవతల మా వదిన తోనేను మాటలు పడాల్సి వస్తోంది."

ఇంకా ఏదో అనబోతున్న కళ్యాణిని ఆపుతూ "కళ్యాణీ! ఇదిగో ఈయన వందన తండ్రిగారు" పరిచయం చేసింది మాధవి.

"నమస్తే అమ్మా. మీరు అంటున్నది మా వందన గురించి కాదనుకుంటాను" ప్రశ్నార్థకంగా అడిగాడు ఆయన.

ఏం చెప్పాలా అనుకుంటున్న కళ్యాణి కన్నా ముందే అంది శ్వేత–

"మీ అమ్మాయి వందన గురించే సార్ మేం మాట్లాడుకునేది. మాకు అంతా అయోమయంగా ఉంది. వందన మాటలకీ, చేతలకీ పొంతన కుదరడంలేదు. కష్టాల ఊబిలో కూరుకుపోతున్నట్లు చెప్పి మా దగ్గర డబ్బు తీసుకుంది.

మరో లెక్చరర్ దగ్గర బంగారు గాజు తీసుకుంది మళ్ళీ ఇచ్చేస్తానని. ఇంతవరకూ తిరిగి ఇవ్వలేదు. ఆ మొగుడు మహానుభావుడు మహా దుర్మార్గుడని, అత్త ఒక రాక్షసి అని చెప్పింది. మీరేమో అదేమీలేదు అంటున్నారు. మాకు ఏమీ అర్థం కావడంలేదు. ఇంకాసేపట్లో తను వచ్చేస్తుంది కదా. మీరే మాకు హెల్ప్ చేయాలి."

"మీ ఆడాళ్ల గొడవలో నన్ను ఇరికించకండమ్మా. ఈ పిల్లతో నాకున్న గొడవలు తీర్చుకోవడానికే నాకు చేతనవడంలేదు. మీ సొమ్ము రాబట్టుకునే మార్గం మీరే చూసుకోండి. నేను దానిని ఆ తరువాత కలుస్తాను. వస్తానమ్మా" లేచి వెళ్లిపోయాడు వందన తండ్రి తప్పించుకుంటూ.

"ఇదేమిటి ఇలా అయిందేమిటి? ఎవరిని నమ్మాలి. వందననా? వాళ్ళ నాన్ననా?" నీరసంగా అంది మాధవి.

"నమ్మకం సంగతి దేవుడెరుగు? మన డబ్బు మనకొస్తే చాలు. నలుగురం కలసి నిలదీస్తే సరి" కోపంగా అంది కళ్యాణి.

"మీ ముఖం. ఎవరైనా సాక్ష్యం వుంటేగదా మీరు ఇచ్చేటప్పుడు. కనీసం మీ అన్నయ్యకు కూడా వందనని పరిచయం చేయలేదుకదా నువ్వు. ఒకరికి తెలియకుండా ఒకరు పడ్డారు ట్రాప్‌లో. నన్ను కూడా బుట్టలో పడెయ్యాలని పాపం చాలానే ప్రయత్నించింది. తన కష్టాలన్నీ వెళ్ళబోసుకుని తన గురించి నాకు కొంచెం తెలుసుకాబట్టి నేను జాగ్రత్తపడ్డాను" చెప్పింది శ్వేత.

"తెలుసా? మరి ముందే మాకు ఎందుకు చెప్పలేదు" గయ్యిమంది కళ్యాణి.

"బాగుంది. మీరూ మీరూ అంత సన్నిహితంగా ఉన్నారు. నేనే పొరబడి ఉండవచ్చు అనుకున్నాను" అంది శ్వేత.

"అసలు నీకెలా తెలుసు వందన నిజ స్వరూపం ఇదీ అని" అప్పటిదాకా అక్కడే తలుపు దగ్గర నిల్చుని వున్న రాజ్యలక్ష్మి అడిగింది.

"అంటే ఇలాంటి క్యారెక్టర్ అని తెలీదు. చాలా స్వార్థపరురాలు అని మాత్రం తెలుసు. ఎందుకంటే నేను ఇంటర్ ఫైనల్‌లో వున్నప్పుడు వందన వేరే వూరునుంచి వచ్చి మా కాలేజీలో ఫైనలియర్‌లో చేరింది. అప్పటిదాకా అయిన నోట్స్ అంతా నా దగ్గర తీసుకుని వ్రాసుకుంది. తరువాత కొన్నాళ్ళకి నాకు ఆరోగ్యం బాగాలేక రెండురోజులు కాలేజీకి వెళ్లలేకపోయాను.

అప్పుడు చెప్పిన నోట్స్ రాసుకుని ఇస్తాను ఇమ్మంటే "సారీనోయ్ నేనివ్వను" అనేసింది. నాకు ఒళ్లు మండి "మరి నా నోట్స్ వారంరోజులుంచుకుని మరీ రాసుకున్నావు కదా" అంటే "బాగుంది. ఎవరి అలవాట్లు వాళ్ళవి. ఇవ్వడం నీ అలవాటు. ఇవ్వకపోవడం నాకలవాటు. ఇచ్చేటప్పుడు నువ్వు కనుక నాకు ఎప్పుడైనా అవసరం వస్తే ఇస్తావా అని అడిగి ఉండాల్సింది. నేను వేరేవాళ్ళ దగ్గర తీసుకునేదాన్ని" అంది. నా తల తిరిగిపోయింది ఆ లాజిక్‌కి. బహుశా తనకి గుర్తుండి ఉండకపోవచ్చు ఆ సంఘటన. నాకు మాత్రం ఎవర్ ఫ్రెష్.

అయితే అదేదో చిన్నతనం చేష్ట అనుకున్నాను. ఇప్పటికీ ఆ బుద్ధి కొంచెం కూడా మారలేదు

## ప్రేమలేఖ



సుబ్బారావు రాసిన ప్రేమలేఖను చదువుకుంటూ మురిసిపోతోంది సుందరి.

"ప్రేమలేఖతోపాటు మరో కాయితం ఉంది ఏంటది?" అనుమానంగా అడిగింది స్నేహితురాలు సుబ్బలక్ష్మి.

"అదా! ఆయనో కవిలే. అందుకని ప్రతి ప్రేమలేఖతో పాటు హామీపత్రం కూడా పంపిస్తుంటాడు" అంది సుందరి.

## ఫోనులో...

సుబ్బారావు ఒక పత్రికాఫీసుకు ఫోను చేసాడు. ఎడిటర్ ఫోనెత్తాడు.

"పోస్టల్ చార్జీలు పెరిగిపోయాయికదా. నేను పంపించాలనుకున్న కథ ఫోనులో చెప్పేస్తాను. రాసుకుంటారేంటీ" అన్నాడు సుబ్బారావు.

"అబ్బే ఎందుకూ! నాకు పంపించారనుకుని మీ డస్ట్‌బిన్‌లో పడేయండి దాన్ని" అన్నాడు కసిగా ఆ ఎడిటర్.

- జి.వి.యస్.నాగేశ్వరరావు (కొమ్మాది)

## వంట

"అల్లుడుకు వంట్లో బాగాలేదుట. వచ్చి నాలుగురోజులు వండిపెట్టమని అమ్మాయి ఉత్తరం రాసింది కాంతం" భయపడుతూనే చెప్పాడు నీలకంఠం.


"అయితే నా గతేంటి? నాకెవరు వండి పెడతారు?" ఉరుముతూ అంది కాంతం.

## హీరోయిన్

"అమ్మాయ్! అమ్మగార్ని పిలువమ్మా. కొత్త పిక్చర్‌లో బుక్ చేసుకోవడానికి అడ్వాన్సు ఇచ్చి డేట్స్ అడగాలి" సినీ నటి ఇంట్లో ఎదురైన మనిషితో అన్నాడు నిర్మాత.

"నేనేనండీ! ఇప్పుడే షూటింగ్ ముగించుకుని వచ్చి మేకప్ తీసేసా" అందా హీరోయిన్ తాపీగా సోఫాలో కూర్చుంటూ.

- కొత్తపల్లి ఉదయబాబు (తాడేపల్లిగూడెం)



## వింత తిండి

'మార్క్ హాంగ్' అనే ఓ ఇటాలి యన్ డజన్లకొద్దీ వానపాముల్ని మింగి తినేసి అందరినీ థ్రిల్ చేసాడు. హాయిగా బిస్కెట్లు, చాక్లెట్లు తిన్నంత ఈజీగా తినే శాడు. ముప్పయి సెకండ్స్‌లో 57 వానపా ముల్ని తిని బ్రేవ్‌మని త్రేన్చాడు కూడా. కాకుంటే చూస్తున్నవాళ్ళకే చెప్పలేని జుగుప్స కలిగిందిట.

## రికార్డ్

'కెట్టమ్' అనే వ్యక్తి ఒకేసారి ఇరవై బాస్కెట్ బాల్స్‌ని తిప్పుతూ రికార్డు సృష్టించాడుట. ఒకటి ఆగకుండానే మరో బాల్ తిప్పి, అది ఆగేలోగా మరో బాల్‌ని తిప్పి.. ఇలా ఒకేసారి ఇరవై బాల్స్‌ని తిప్పాడుట. గ్రేట్ కదూ!

## ఘటికుడు

'బ్రాడ్ బేయర్స్' అనే అమెరికన్ ఓ విచిత్ర మైన పనిచేయగలడటండీ! మనం ఏదైనా కాస్త గొంతులో వుండిపోతే తంటాలు పడి పోతాం. అలాంటిది గొంతులోపలికి వరు సగా 9 కత్తుల్ని పంపించేసి, తిరిగి తీసాడట. 27 ఇంచెలున్న ఈ కత్తులు పొట్టలోపలికి వెళ్ళి, మళ్ళీ తిరిగొస్తాయి. ఎవరైనా నమ్మరే మోనని ఎక్స్‌రే కూడా తీయించుకుని దగ్గర పెట్టుకున్నాడుట. అయితే పేగుల్లోకి దిగబ డిన ఈ కత్తులు అంటుకుంటాయేమోనని చాక్లెట్స్, బటర్ తినడం మానేశాడుట. అందరి ముందూ చేసి చూపిన ఘనత ఇత నిది. Sword Swallower అనే బిరుదు కూడా వుందండోయ్ ఇతనికి.

- ప్రియ

అని ఇప్పుడనిపిస్తోంది'' నిట్టూర్చింది శ్వేత.

ఎవరికి వాళ్ళు తామెలా ఫూల్స్ అయ్యారో తల్చు కుంటూ మౌనంగా అయిపోయారందరూ.

''తనకి వందన అని కాక వంచన అని పెడితే కరె క్టుగా సరిపోయేది'' అసహ్యం ధ్వనించింది మాధవి కంఠంలో.

''అవును. తను మనల్నే కాదు, వాళ్ళ నాన్న చెప్పి నట్లు అత్తగారూ, భర్త నిజంగా మంచివాళ్ళే అయి వుంటే వాళ్ళమీద లేనిపోనివి చెప్పి వాళ్ళనికూడా వంచించినట్లే. అరె నగల కోసం, ఆస్తికోసం తండ్రి తోనే తెగతెంపులు చేసుకుందంటే ఆయన్ని కూడా వంచించినట్లేకదా'' రాజ్యలక్ష్మి అంది నిస్పృహగా.

''ఆ వందన కాదు వంచన దగ్గర్నుంచి మన సొమ్ము మనం రాబట్టే ఆలోచన నలుగురం కలిసే చేద్దాం. పాత్ర ఎరిగి దానం చేయమన్నారు. అపాత్ర దానం ఎప్పుడూ చేయకూడదు'' స్టాఫ్‌రూంలోకి అడుగుపెడుతున్న వందనని చూసి ఒక నిర్ణయానికి వచ్చినట్లు అంది తెలుగు లెక్చరర్ మాధవి నెమ్మ దిగా.

• • •

ఒకరి తరువాత ఒకరుగా ఆటో దిగుతున్న నలు గురు ఆడవాళ్ళని చూసి ఎవరో అర్థంకాక గుమ్మం ముందు నిల్చుని చూస్తున్న వందన భర్తని గుర్తుప ట్టింది మాధవి.

''ఇది వందన వాళ్ళ ఇల్లే కదండీ'' అడిగింది అనుమానంగా.


''అవును మీరు..'' అర్థోక్తిలోనే ఆగిన వందన భర్త మురళితో అంది మాధవి-

''మేము వందన కొలీగ్స్‌మండీ. మీరు మా వందన హజ్బెండ్ మురళీగారు కదూ!''

''ఓ...వెల్‌కమ్! రండి మేడమ్. తను లోపలుంది. పిలుస్తాను'' అంటూ వాళ్ళకి కుర్చీలు ఆఫర్ చేసి కూర్చోబెట్టి లోపలకు వెళ్లాడు వందనని పిలవడానికి.

టీవీ పెద్దగా మ్రోగుతోంది. కళ్యాణికి కడుపు ఉడికి పోయింది దాన్ని చూస్తుంటే. అన్నగారిది పేరు, వందనది నోరు అనుకుంది కోపంగా.

లోపలనుంచి వచ్చిన వందన ముఖం మాడిపో యింది వాళ్ళని చూడగానే. తాను ఎన్నడూ మాటవర సకుకూడా ఆహ్వా నించలేదే! ఎందుకు అంతా ఒక్కసారిగా దిగబ డ్డారు? కొంపదీసి తను చేసిన మోసం బట్టబయలు చేయ డానికి కాదుకదా! ఆలోచనల్ని ముఖం




లోనే తాండవిస్తుండగా తెచ్చిపెట్టుకున్న నవ్వుతో-

''హాయ్! ఏమిటి నలుగురూ ఒకేసారి? సర్‌ప్రైజ్ విజిటా?'' అంది.

''అదేం కాదు వందనా. ఇక్కడ దగ్గర్లో అమ్మవారి గుడి కట్టారట కదా. చూసివద్దామని లక్ష్మి ఎప్పటి నుంచో అంటుంటే వచ్చాం. సరే ఎలాగూ మీ ఇల్లు కూడా దగ్గరే కదా అని నిన్ను చూసి పోదామని వచ్చాం. బావుందోయ్ మీ ఇల్లు'' అంది మాధవి.

ఓ వెర్రినవ్వు నవ్వి తనూ అక్కడే కూర్చుంది వందన.

''మీ ఫ్రెండ్స్‌కి కనీసం మంచినీళ్లయినా ఆఫర్ చేయవేంటి వందనా?'' తనూ వచ్చి కూర్చుంటూ అన్నాడు మురళి భార్యతో.

''ఆ...ఆ అదే.. అదే! సారీ ఇప్పుడే తెస్తాను'' కంగారుగా అంటూ లోపలికి వెళ్లింది వందన.

''టీవీ చాలా బాగుందండీ. ఇదేనా మా అన్నయ్య పేరు మీద తీసుకున్నది? చాలా క్లియర్‌గా వుంది పిక్చర్'' మాట కలుపుతున్నట్లుగా అంది కళ్యాణి మురళితో.

''మీ బ్రదర్ పేరు మీద తీసుకుందా? నాకు తెలీదు. తన పేరుమీదే తీసుకున్నదనుకుంటు న్నాను'' అని. అప్పుడే వాటర్‌గ్లాసెస్‌తో వచ్చిన వంద నతో అన్నాడు మురళి ''అవునా వందనా! నాకు చెప్ప నేలేదు. మంత్లీ పేమెంట్ ఆయనకే చేస్తున్నావా? లేక షాప్‌లోనా?''

''ఇంకా ఎక్కడా డబ్బు కడుతున్నట్లు లేదు. కదూ వందనా.''

వందనకి మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా తనే అంది కళ్యాణి.

''ఆహా...కడదామనే అనుకున్నాను. కానీ ఏంటో మర్చిపోయాను'' తెల్లముఖం వేసింది వందన.

''దానిదేముందిలెండి. ఈ రెండు ఇన్‌స్టాల్‌మెంట్లు కలిపి ఈసారి మూడోది ఇచ్చేస్తే సరిపోతుంది. తనెక్క డికి పోతుంది, మేమెక్కడికి వెళతాం'' అనున యంగా అని ''అన్నట్లు వందనా! ఆ బ్రేస్‌లెట్ మోడల్ మీవారికి నచ్చిందా?'' ప్రశ్నించింది రాజ్య లక్ష్మి.

ఈసారి తెల్లముఖం వేయడం మురళి వంతు అయింది.

''బ్రేస్‌లెట్ ఏమిటి? ఎక్కడిది?''

''అరె! మీరు చూడలేదా. నేనీ మధ్య కొనుక్కున్న మోడల్ తనకి నచ్చింది. మీకు చూపించి చేయించు కుంటాను అంది. ఏమిటి వందనా! మురళీగారికి చూపించలేదా? అంత మతిమరుపు అయితే ఎలా గోయ్!'' అడిగింది రాజ్యలక్ష్మి చనువుగా.

''నేనా...నేను...నేను'' నీళ్ళు నములుతున్న వంద నని చూసి ఏమీ అర్థంకాలేదు మురళికి.

నలుగురూ ఈరకంగా దాడికి దిగుతారని అసలు ఊహించలేదు వందన. తెలిసి వుంటే ముందుగా గ్రౌండ్ ప్రిపేర్ చేసి ఉండేది ఇంట్లో.

జాగ్రత్తగా బీరువాలో పెట్టానన్నావు కదా వందనా. చూపించు మీ వారికి'' అథారిటీగా అంది కళ్యాణి.

''తేవోయ్ చూద్దాం. అంత నచ్చినప్పుడు కొనుకోవచ్చుకదా'' మురళి కూడా గట్టిగా అనేసరికి లోపలి నుంచి బ్రేస్‌లెట్ తీసుకురాక తప్పలేదు వందనకి.

పోయిందనుకున్న వస్తువు కనిపించేసరికి రాజ్యలక్ష్మి కళ్ళు ఆనందంతో నిండిపోయాయి. మురళి దాన్ని చూడగానే గబుక్కున తనే తీసుకుని చేతికి వేసేసుకుంది.

ఇంతలో వందన అత్తగారు టిఫిన్ ప్లేట్స్ తీసుకుని వెళ్లమని కేక వేయడంతో లోపలకు వెళ్లింది వందన.

మురళితో కాసేపు పిచ్చాపాటీ మాట్లాడాక నెమ్మదిగా తన విషయం కదలేసింది మాధవి.

''ఆ పదివేలు మీకేమైనా ఉపయోగపడ్డాయాండీ మురళీగారూ! పాపం వందన అడగలేక అడగలేక అడిగింది.''

''ఏమిటీ! ఒక్కొక్కటే ఆశ్చర్యపోయే వార్తలు చెబుతున్నారు. పదివేలేమిటి?'' అర్థం కాలేదు మురళికి.

''ఓ... సారీ మీకు తెలీదేమో! వందన వాళ్ళ అమ్మగారికి ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చేరినప్పుడు మాధవి సహాయం చేసిందిలెండి. ఆఫ్‌కోర్స్! ఫ్రెండ్స్ అన్నాక అవసరానికి ఆదుకోకపోతే ఫ్రెండ్ అన్న పదానికే అర్థంలేదు'' చెప్పింది కళ్యాణి.

''ఏమిటి వందనా! అత్తయ్యకి వంట్లో బాగాలేదా'' ట్రేలో స్నాక్స్ తీసుకువచ్చిన వందనతో అన్నాడు మురళి. చనిపోయిన అత్తయ్యకి వంట్లో బాగాలేకపోవడం ఏమిటో అర్థం కాక. కానీ పరాయి వాళ్ళముందు భార్యని పలుచన చేయడం కూడా అతనికి ఇష్టంలేదు.

''అవన్నీ ఇప్పుడెందుకు? ముందు టిఫిన్ చేయండి. తీసుకో శ్వేతా? ఏమిటి మౌనంగా ఉన్నావు'' అందరికీ ప్లేట్లు అందిస్తూ మాట మార్చడానికి ప్రయత్నించింది వందన.

''ఆ...ఏంలేదు వందనా. ఈరోజు బ్యాంక్‌కి వర్కింగ్ డేనా కాదా అని ఆలోచిస్తున్నాను. అన్నట్లు మాధవీ! నీకు ఆంధ్రా బ్యాంక్‌లో అకౌంట్ వుంది కదా. ఒక పని చేయండి మురళీగారూ! క్యాష్ వద్దులెండి. చెక్ ఇచ్చేయండి. ఈ రోజుల్లో క్యాష్ కొట్టేసే వాళ్ళు ఎక్కువయ్యారు'' తెలివిగా అంది శ్వేత, నర్మగర్భంగా నీ బండారం బయటపెడతాం జాగ్రత్త అని వందనకి సూచిస్తూ.

''ఏంటి వందనా! డబ్బు తీసుకున్నావా?'' నలుగురి ముందూ అడగడంతో ఏం చేయలేక తల ఊపింది వందన.

వెంటనే లోపలికి వెళ్లాడు మురళి చెక్‌బుక్ తీసుకురావడానికి.

''కొందర్ని కొద్దికాలం మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని కాలాల్లోనూ మోసం చేయవచ్చు అనుకోవడం నీ బుద్ధితక్కువ.

వందనా! తల్చుకుంటే ఇలా మర్యాదగా కాకుండా పోలీస్ కంప్లైంట్ ఇచ్చేవాళ్ళం. టీవీ మోడల్ నెంబర్, మా అన్నయ్యకిచ్చిన రసీట్ మీద కూడా వుంటుంది.

బ్రేస్‌లెట్ ఆచూకీ తీయడం కూడా పోలీసులకు పెద్ద పనికాదు. కానీ మర్యాదస్తుల కుటుంబానికి చెందినదానివి. వాళ్ళ పరువు తీయడం మాకు ఇష్టం లేదు. నువ్వు చేసిన మోసానికి మేము నోరు మూసుకుని మాలో మేమే కుళ్ళిపోతాం, తర్వాత వూరుకుంటాం అనుకున్నావు కదూ! మీ నాన్న వచ్చారు మొన్న కాలేజీకి. మీ అమ్మ పోయి నాలుగేళ్ళయిందని చెప్పాడు. ఛీ... చదువుకున్నదానివి, అంత అబద్ధాలు చెప్పడానికి నోరెలా వచ్చింది?'' ఛీత్కరిస్తూ అంది కళ్యాణి.

''వందనా! ఆత్మీయంగా ఉండే స్నేహితురాళ్లని పోగొట్టుకున్నావు. నిన్ను జన్మలో నమ్ముతామా? అసలు నిజంగా అష్టకష్టాలు పడుతూ చావలేక బతుకుతున్న ఆడవాళ్ళమీద కూడా సానుభూతి చూపించాలంటే ఇకనుండీ అనుమానించవలసి వస్తుంది. నీలాంటి వంచకులని చూసిన తరువాత'' బాధగా అంది మాధవి. స్నేహితురాలు అని నమ్మిన వందన మోసం చేసినా ఇంకా ఆమె మీద సానుభూతి ఉంది మాధవికి.

ముఖంలో నెత్తురుచుక్కలేదు వందనకి. నేలచూపులు చూస్తూ కూర్చుంది.

చెక్‌బుక్ తెచ్చి మాధవి పేరుమీద క్రాస్‌చెక్ ఇచ్చాడు మురళి.

''సెటిలయినట్టేనా మేడమ్!'' మాధవితో అని ''వచ్చేనెల నుండి టీవీ షాప్‌లో నేనే కట్టేస్తాను అమౌంట్ సరేనా'' కళ్యాణితో చెప్పాడు.

''ఊహూ అలా కుదరదు. మా బ్రదర్ ముందే పోస్ట్‌డేటెడ్ చెక్స్ ఇచ్చేసారండీ. ఒక పని చేయండి. మీరు పోస్ట్‌డేటెడ్ చెక్స్ వ్రాసి నా పేరుమీద ఇచ్చేయండి. నేను క్యాష్ చేసి మా అన్నయ్యకిస్తాను'' వెంటనే అంది కళ్యాణి.

మొత్తం ఖరీదుకి సరిపోయే చెక్స్ వ్రాసి ఇచ్చాడు మురళి కళ్యాణికి.


తాము తెచ్చిన బిస్కెట్ ప్యాకెట్స్, పళ్ళు వందన పిల్లలకి ఇచ్చి అందరి దగ్గరా సెలవు తీసుకున్నారు మాధవి, ఆమె స్నేహితురాళ్ళు సంతృప్తి మనసులతో.

అందరికీ బొట్టు పెట్టించి తాంబూలం ఇచ్చి పంపిన వందన అత్తగారిని చూసి ఇలాంటి ఆవిడనా వందన అలా చిత్రించింది అనుకున్నారు నలుగురూ!

★

## విజయపథంలో అజయ్

మబ్బుచాటు చంద్రుడిలా అడపాదడపా



మెరుస్తున్న అజయ్‌దేవ్‌గన్ 'ది లెజెండ్ ఆఫ్ భగత్‌సింగ్' సినిమా విజయంతో ఒక్కసారిగా గ్రహణం విడిచిన చంద్రుడిలా అందరి దృష్టినీ ఆకర్షించాడు. 'షహీద్-ఇ-ఆజమ్', మార్చి 23, 1931-షహీద్' సినిమాలకు గట్టి పోటీనిచ్చిన 'ది లెజెండ్ ఆఫ్ భగత్‌సింగ్' సినిమాలో అజయ్ దేవ్‌గన్ నటన విమర్శకుల ప్రశంసలందుకుంది. విజయపథంలో నడుస్తున్న అజయ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి!

## డిప్రెషన్‌లో అభిషేక్

అభిషేక్‌బచ్చన్‌కంటే తండ్రి అమితాబ్‌బచ్చన్ చేతిలోనే ఇప్పుడు ఎక్కువ సినిమాలున్నాయి. ఫ్లాపుల మీద ఫ్లాపులతో ఫ్లాటైపోయిన అభిషేక్ పైకి బింకంగా తన కెరీర్‌కి ఎలాంటి ఢోకా లేదంటూ స్టేట్‌మెంట్స్ ఇస్తున్నా అపజయాలు అందించిన డిప్రెషన్‌తో మోతాదుమించి మత్తు పానీయాలు సేవిస్తున్నాడట. విజయం కొందరిని మొదటి ప్రయత్నంలోనే వరిస్తే మరికొందరిని కాస్త ఆలస్యంగానైనా వరిస్తుందని అభిషేక్‌కి చెబుదామా!

\- గోగుమళ్ల కవిత

